ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 23.09.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతీయ సినిమా దేశంలోని సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తుందని , విభిన్న భాషలు, ప్రాంతీయ దృక్పథాలు , జాతీయ ఆకాంక్షలను అనుసంధానించే లా పనిచేస్తుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ అన్నారు.

2. మానవ హక్కుల పరిరక్షణ కోసం జాతీయ కమిషన్‌ల మధ్య సమన్వయం ఉండాలని జాతీయ మానవ హక్కుల సంఘం చైర్ పర్సన్ జస్టిస్ వి. రామసుబ్రమణియన్ తెలిపారు.
3. రాబోయే రెండు రోజుల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ లోని పలు ప్రాంతాలలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది.
4. జపాన్‌లోని ఐచీ-నాగోయాలో జరుగుతున్న ఆసియా క్రీడలలో ఈరోజు 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో మను బాకర్, వెయిట్‌లిఫ్టింగ్ 49 కేజీల ఫైనల్‌లో మీరాబాయి చాను పోటీలో పాల్గొంటారు.

PREZ VADODARA

రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ ఈరోజు వడోదరలో పర్యటిస్తారు. మహారాజా సయాజీరావు విశ్వవిద్యాలయ 75వ వార్షిక స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు డిగ్రీలను ప్రదానం చేస్తారు. అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పతకాలను అందజేస్తారు. ఆ తర్వాత వడోదరలో బ్రహ్మకుమారీస్ గ్లోబల్ స్పిరిచ్యువల్ పాలెస్ రిట్రీట్ సెంటర్‌ను రాష్ట్రపతి ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రపంచ

పునరుద్ధరణ కోసం ఆధ్యాత్మిక జాగృతి ప్రాజెక్ట్‌ను ప్రారంభించడంతో పాటు, వికసిత్ భారత్ కోసం యువత ప్రచారాన్ని వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్, ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ హాజరవుతారు.

NSD

GUJ- NATIONAL AWARDS

గుజరాత్‌లోని ఏక్తా నగర్ వేదికగా నిర్వహించిన 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. 2024 సంవత్సరానికి గానూ వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన నటీనటులు, సాంకేతిక నిపుణులు, రచయితలకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ... భారతీయ సినిమా దేశంలోని సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తుందని, విభిన్న భాషలు, ప్రాంతీయ దృక్పథాలు, జాతీయ ఆకాంక్షలను అనుసంధానించేలా పనిచేస్తుందని కొనియాడారు.

BYTE: PRESIDENT

చలనచిత్ర పరిశ్రమలో మరింత సమగ్రత, భాగస్వామ్యం పెరగాలని ఆకాంక్షించిన రాష్ట్రపతి... అవార్డుల జ్యూరీ, నిర్ణయాత్మక కమిటీల్లో మహిళల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అంతేకాకుండా, సినిమా నిర్మాణంలో వెన్నుముకగా నిలిచే వెనుక రంగంలో పనిచేసే సాంకేతిక నిపుణులు, కార్మికుల శ్రమకు తగిన గౌరవం, సామాజిక భద్రత కల్పించాలని పిలుపునిచ్చారు.

BYTE: PRESIDENT

సమాజంలో అత్యంత ప్రజాదరణ పొందిన సినీ ప్రముఖులు తమ సామాజిక బాధ్యతను గుర్తించాలని రాష్ట్రపతి సూచించారు. యువతకు ఆదర్శంగా నిలుస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించాలని, ఆరోగ్యానికి హాని కలిగించే ఉత్పత్తుల ప్రకటనల్లో నటించకుండా దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

NSD

NATIONAL FILM AWARDS

ఆర్టికల్ 370 చిత్రానికి గాను మొదటి జాతీయ చలనచిత్ర అవార్డును అందుకోవడంపై నటి యామీ గౌతమ్ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ఈ గుర్తింపు ఒక కళాకారుడికి లభించే అత్యున్నత ప్రశంస అని అన్నారు. తనకు ఎంతో సృజనాత్మక సంతృప్తినిచ్చిన ఈ చిత్రానికి దేశంలోని అత్యున్నత చలనచిత్ర పురస్కారం లభించడం వల్ల, గత కొన్ని సంవత్సరాల తన అంకితభావం, ఓర్పు సార్థకమయ్యాయని తెలిపారు.

బైట్ ... యామీ గౌతమ్

చందు ఛాంపియన్ చిత్రానికి గాను తొలి జాతీయ చలనచిత్ర అవార్డును పొందడంపై బాలీవుడ్ నటుడు కార్తీక్ ఆర్యన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ గౌరవాన్ని తన కళా ప్రయాణంలో ఒక మైలురాయిగా అభివర్ణించారు.

మరోవైపు, దర్శకుడిగా తాను తెరకెక్కించిన తొలి చిత్రానికే జాతీయ అవార్డు రావడంపై నటుడు రణ్‌దీప్ హుడా సంతోషం వ్యక్తం చేశారు. వీర సావర్కర్ కథను, సాయుధ విప్లవ విశేషాలను వెండితెరపైకి తీసుకురావడంలో ఉన్న ప్రాముఖ్యతను ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ పురస్కారాలు తమకు మరింత బాధ్యతను పెంచాయని నటులు పేర్కొన్నారు.

NSD

PM-PEJAVARA MATHA SEER

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న న్యూఢిల్లీలో ఉడిపి శ్రీ పేజావరు అధోక్షజ మఠానికి చెందిన శ్రీ శ్రీ విశ్వప్రసన్న తీర్థ స్వామీజీతో పాటు ఇతర ప్రముఖులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా పద్మ విభూషణ్ శ్రీ విశ్వేశ తీర్థ స్వామీజీ జన్మ శతాబ్ది ఉత్సవాల లోగోను ఆవిష్కరించారు. శ్రీ విశ్వేశ తీర్థ స్వామి భక్తి, సేవాభావంతో కూడిన జీవితం కోట్లాది మందికి స్ఫూర్తినిస్తూనే ఉందని మోదీ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఆయన జన్మ శతాబ్ది వేడుకల సందర్భంగా చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, ఉన్నత ఆదర్శాలను మరింత ముందుకు తీసుకువెళ్తాయని తెలిపారు.

NSD

PIYUSH GOYAL

వ్యాపారులకు ప్రభుత్వ సేవలను మరింత వేగంగా , సులభంగా అందించేందుకు నగరాల్లో 'ఇంటిగ్రేటెడ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫీసెస్' ఏర్పాటు చేస్తామని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ తెలిపారు. వేర్వేరు ప్రభుత్వ విభాగాలు , ఏజెన్సీల చుట్టూ తిరిగే పనిలేకుండా సింగిల్ విండో విధానంలో అన్ని సేవలను ఒకే చోట అందించడమే దీని ప్రధాన లక్ష్యమని అన్నా రు. ఎగుమతులను ప్రోత్సహించేందుకు భౌతిక , డిజిటల్ వ్యవస్థలను బలోపేతం చేస్తున్నామని పియూష్ గోయల్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఎగుమతిదారులకు అవసరమైన ఉత్పత్తి ఆధారిత సమాచారం, HSN కోడ్‌లు, సుంకాలు, ఉచిత వాణిజ్య ఒప్పందాల అవకాశాలు, కృత్రిమ మేధ సేవలను అందించడానికి 'ట్రేడ్ కనెక్ట్' అనే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను సిద్ధం చేస్తున్నట్లు ఆయన వివరించారు. న్యూఢిల్లీలో పరిశ్రమల ప్రోత్సాహకం, అంతర్గత వాణిజ్య విభాగం నిర్వహించిన వర్క్ షాప్‌లో గోయల్ తో పాటు కేంద్ర సహాయ మంత్రి జితిన్ ప్రసాద కూడా పాల్గొన్నారు.

NSD

REV. NHRC CALLS-RIGHTS AWARENESS

మానవ హక్కుల పరిరక్షణ కోసం జాతీయ కమిషన్‌ల మధ్య సమన్వయం ఉండాలని జాతీయ మానవ హక్కుల సంఘం చైర్ పర్సన్ జస్టిస్ వి. రామసుబ్రమణియన్ చెప్పారు. న్యూఢిల్లీలో జరిగిన **NHRC** సమావేశంలో మాట్లాడుతూ... సమాజంలోని వివిధ వర్గాల హక్కులను పరిరక్షించేందుకు అన్ని కమిషన్‌లు కలిసి పనిచేయాలని, సమన్వయం కోసం ఒక నోడల్ అధికారిని నియమించాలని సూచించారు. దివ్యాంగుల సంక్షేమ విధానాలను సమీక్షించాలని, వారికి తగిన సామాజిక భద్రత కల్పించాలని కోరారు. **NHRC** లో మహిళలు, వెనుకబడిన తరగతులు, బాలల హక్కులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, దివ్యాంగుల కమిషన్‌లు డీమ్డ్ సభ్యులుగా ఉన్నాయి.

NSD

AYUSH-AYURVEDA DAY

మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఈరోజు ఆరోగ్యకరమైన రేపటి కోసం ఆయుర్వేదం అనే ఇతివృత్తంతో 11వ ఆయుర్వేద దినోత్సవాన్ని ఆయుష్ మంత్రిత్వ శాఖ నిర్వహిస్తోంది. భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఆయుర్వేద సంస్థలు, నిపుణులు ఈ వేడుకల్లో పాల్గొంటారు. ఆయుర్వేద రంగానికి చెందిన కీలక భాగస్వాములు ఒకచోట చేరి, విజ్ఞాన మార్పిడికి, భాగస్వామ్యానికి ఈ వేడుకలు వేదికగా నిలుస్తాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సందర్భంగా తొలిసారిగా ఆయుష్ సర్వీసెస్ సెక్టార్ నివేదికను విడుదల చేయనున్నారు. అలాగే గోక్షుర, చంద్రసుర సేఫ్టీ డోస్సియర్లు, చర్మ సంబంధిత వ్యాధులపై స్టాండర్డ్ ట్రీట్‌మెంట్ గైడ్‌లైన్స్ ఆవిష్కరించనున్నారు. ఆయుష్ విజన్ 2030 నివేదికతో పాటు, CCRAS-AGNI అసెస్‌మెంట్ స్కేల్ వెబ్ పోర్టల్ ప్రారంభిస్తారు.

NSD

UNHRC-PAKISTAN

ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హైకమిషనర్ వోల్కర్ టర్క్ పాకిస్తాన్ అధికారులపై ఆరోపణలు చేశారు. నిరసనలను అణచివేయడానికి పాక్ ప్రభుత్వం బలప్రయోగం, అక్రమ నిర్బంధాలను ఉపయోగిస్తోందని విమర్శించారు. భారత్‌లో ఇటీవల జరిగిన విద్యార్థి నిరసనల ఉదంతాన్ని ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ... యువజన నాయకులతో చర్చలు జరపడమే సరైన మార్గమని, అంతేకాని బలప్రయోగం తగదని భారత్ నిరూపించిందన్నారు. ఐరాస మానవ హక్కుల మండలి సమావేశంలో పాకిస్తాన్, భారతదేశాల వైఖరి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తెలిపారు. పాక్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్‌లో విద్యుత్ ధరలు, పాలనపై జూన్ నుండి పెద్దఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి. ఉగ్రవాద వ్యతిరేక చట్టాలను ఉపయోగించి ఈ నిరసనలను అణచివేయడంపై ఐరాస నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. బలూచ్ నిరసనకారులపై జరిగిన హింసను ఖండించారు.

NSD

TRUMP-IRAN TALKS

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో ఒప్పందంపై మధ్యవర్తులతో జరిగిన చర్చల్లో స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్ పాల్గొన్నట్లు తెలిపారు. ఇరాన్ ఒప్పందానికి అంగీకరించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ట్రంప్ హెచ్చరించారు. అదే సమయంలో ఒప్పందం కుదిరితే ఇరాన్ గొప్ప దేశంగా మారుతుందన్నారు. మరోవైపు, రిపబ్లికన్ సెనేటర్ల విజ్ఞప్తి మేరకు మిత్రదేశాలకు డీజిల్ ఎగుమతులను తాత్కాలికంగా నిషేధించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. పూర్తిస్థాయి లేదా పాక్షిక నిషేధంపై చర్చిస్తున్నట్లు ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ పేర్కొన్నారు .

NSD

EVE - IMD WEATHER

రాగల రెండు రోజుల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ లోని పలు ప్రాంతాలలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, బీహార్, జార్ఖండ్, కేరళ, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, సిక్కిం రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. మధ్యప్రదేశ్, ఈశాన్య రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలలో ఈదురుగాలులతో కూడిన ఉరుములు, మెరుపులు ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

NSD

ASIAN GAMES 2026 – DAY 4

జపాన్‌లోని ఐచీ-నాగోయాలో జరుగుతున్న ఆసియా క్రీడలలో నాల్గవ రోజు పోటీల్లో మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో మను బాకర్, సురుచి సింగ్, ఇషా సింగ్‌లు బరిలోకి దిగుతున్నారు. వెయిట్‌లిఫ్టింగ్ 49 కేజీల ఫైనల్‌లో మీరాబాయి చాను ఈరోజు పోటీలో పాల్గొంటారు.

పురుషుల సింగిల్స్ స్కల్స్ రోయింగ్ ఫైనల్‌కు బాల్‌రాజ్ పన్వార్ అర్హత సాధించారు. బ్యాడ్మింటన్ సెమీఫైనల్స్‌లో పురుషుల జట్టు చైనాతో, వుషూ సెమీఫైనల్స్‌లో రోషిబీనా దేవి ఇండోనేషియాతో తలపడనున్నాయి. హాకీలో భారత మహిళల జట్టు థాయిలాండ్‌తో తలపడనుంది.

NSD

SANJIO : GOPAL EP-I 22.09.2026

GUJ- NATIONAL AWARDS WITH V/C

President Droupadi Murmu has emphasised that cinema reflects India's vast cultural diversity and serves as a bridge connecting different languages, regional perspectives, and collective national aspirations. Addressing the historic 72nd National Film Awards ceremony at Ekta Nagar in Gujarat, President Murmu congratulated all the recipient artists and filmmakers, praising their exceptional creative contributions to Indian cinema. The President noted that Indian cinema plays a pivotal role in displaying the country's shared dreams and social journey.

BYTE: PRESIDENT

Calling for greater inclusivity and representation within the creative industry, the President advocated for increased participation of women in film juries and decision-making bodies. The President also underscored the importance of securing the dignity of labor and fair treatment for behind-the-scenes crew members who form the backbone of film production.

BYTE: PRESIDENT

Urging influential film personalities to recognize their social responsibility, President Murmu advised them to act as positive role models for the youth by promoting healthy lifestyles and refraining from endorsing harmful products.

In a historic first, President Droupadi Murmu presented the 72nd National Film Awards, at Ekta Nagar in Gujarat, honouring cinematic excellence for the year 2024 across feature, non-feature, and writing categories. We have a report from our correspondent:

(V/C-APARANA KHUNT)

"***In a historic ceremony held against the grand backdrop of the Statue of Unity in Ekta Nagar, Gujarat, President Draupadi Murmu honoured a total of ninety-two awardees from across the country. Legendary actor Anant Nag was honoured with the prestigious Dadasaheb Phalke Award for 2024 to for his outstanding contribution to Indian cinema spanning over five decades. In the feature film section, the political thriller Article 370 bagged the Swarna Kamal for Best Feature Film. Director***

Randeep Hooda received the Best Debut Director award for Swatantrya Veer Savarkar, while Nag Ashwin Singireddy’s sci-fi film Kalki 2898 AD won the award for Best Popular Film Providing Wholesome Entertainment. Rajkumar Periasamy received the Best Direction trophy for the Tamil movie Amaran. The Telugu film 35-Chinna Katha Kaadu took home the Best Children’s Film honor. In the acting categories, the Best Actor in a Leading Role award was jointly presented to veteran actor Mammootty for Bramayugam and Kartik Aaryan for Chandu Champion. Yami Gautam won the Best Actress in a Leading Role award for her performance in Article 370. Sanjay Mishra secured the Best Supporting Actor award for Bhakshak, while the Best Supporting Actress title was shared by Sachana Namidass for Maharaja and Ropashree Varkady for Mithya. In the non-feature section, Marathi film Bhangaar won the Best Non-Feature Film award, while director Aanand L Rai won Best Direction for his work Statue of Unity - Ekta ka Prateek. In the writing on cinema categories, Sanjeev Shrivastava bagged the Swarna Kamal for Best Film Critic. APARNA KHUNT,AKASHVANI NEWS,AHMEDABAD."

<><><>APARNA KHUNT/AHMEDABAD/MAIL/1927

TRIPTI::DIVYA MP-I 23.09.2026

NATIONAL FILM AWARDS (For Aaj Savere; take suitably)

Expressing her happiness upon receiving her first National Film Award for Article 370, actress Yami Gautam called the recognition the ultimate validation for an artist. She added that receiving the country's highest cinematic honour for a film that gave her immense creative fulfillment made years of dedication and patience truly worthwhile

(S/B-YAMI GAUTAM)

Bollywood actor Kartik Aaryan expressed his deep gratitude upon receiving his first National Film Award for Chandu Champion. He described the honor as a milestone in his artistic journey.

(S/B-KARTIK ARYAN)

Expressing his happiness on receiving his first National Award for his debut directorial venture, Randeep Hooda highlighted the significance of bringing the story of Veer Savarkar and the armed revolution to the screen

(S/B-RANDEEP HOODA)

APARNA KHUNT/AHMEDABAD/MAIL/0552

TRIPTI::DIVYA MP-I 23.09.2026
PREZ VADODARA

President Droupadi Murmu will grace the 75th annual convocation ceremony of the Maharaja Sayajirao University at Vadodara today. She will also launch Brahma Kumaris' campaign and inaugurate the 'Global Spiritual Palace' at Vadodara. More from our correspondence.

(V/C-MAYUR SOLANKI)

In the 75th convocation ceremony, President Murmu will confer degrees to over 12 thousand 600 students. This includes 6 thousand 713 from the Faculty of Commerce and one thousand 102 from the Faculty of Technology and Engineering. During the ceremony, a total of 201 gold medals will be awarded to 160 students for their academic achievements in undergraduate and postgraduate courses. After that, The President will inaugurate the Global Spiritual Palace Retreat Centre of Brahma Kumaris in Vadodara. During the programme, the President will also inaugurate the "Spiritual Awakening for World Renewal" project and will virtually launch the 'Youth for Viksit Bharat: Awakening Inner Strength for Nation Building' campaign. Gujarat Governor Acharya Devvrat and Chief Minister Bhupendra Patel will be present on the occasion. Mayur Solanki Akashvani News Vadodara.

<><><>CB/MAYUR SOLANKI/VADODARA/MAIL/0438

PIYUSH GOYAL

Commerce and Industry Minister Piyush Goyal has said, integrated commerce and industry offices are being envisioned in major cities to provide businesses with a common point of access to multiple government departments and agencies. He made the announcement at a stakeholder workshop organised by the Department for Promotion of Industry and Internal Trade in New Delhi yesterday. Minister of State for Commerce and Industry Jitin Prasada also attended the programme. Mr. Goyal said the government is working to strengthen export facilitation through both physical and digital mechanisms. He said, instead of setting up separate offices of different departments at various locations, integrated offices will help businesses access multiple services at a single point. The Minister also announced the development of a digital platform, Trade Connect, which will

provide.

TRIPTI **MP-I**

23.09.2026

REV. NHRC CALLS-RIGHTS AWARENESS

National Human Rights Commission Chairperson, Justice V. Ramasubramanian has emphasised the need for greater collaboration among National Commissions to promote and protect human rights. He made the remarks while addressing a Statutory Full Commission meeting with representatives of the seven deemed members of the NHRC in New Delhi yesterday. Justice Ramasubramanian said, by working together, the Commissions can undertake meaningful initiatives to promote and protect the rights of various sections of society. He suggested appointing a Nodal Officer to coordinate among all the National Commissions. He also said that the NHRC could explore extending support to other Commissions, particularly in areas where they lack adequate investigative resources.

Justice Ramasubramanian expressed concern over the lack of rehabilitation measures for mentally ill women engaged in begging. He stressed the need to review policies concerning the welfare of persons with disabilities and identify existing gaps. He also raised concerns over inadequate social security for persons with disabilities and the denial of insurance coverage by insurance companies.

The seven deemed members of the NHRC are the National Commissions for Women, for Backward Classes, for Protection of Child Rights, for Scheduled Castes, for Minorities, for Scheduled Tribes, and the Chief Commissioner for Persons with Disabilities.

National Human Rights Commission (NHRC) special rapporteur Sayeed Ahmed Baba addressed a meeting with heads of government departments at Saitual district in Mizoram yesterday. Mr Ahmad has stressed the need for greater public awareness of human rights and adequate counselling and de-addiction facilities for people, particularly youngsters, affected by substance abuse. He also stressed on the responsibility of government officials, whose work directly affects the lives and well-being of people, to ensure that their rights are respected and protected.

<<>> CB/ ARZOO/ANUPAM/AIZAWL-RNU/ 0529

BAIG: MS NP-II 22.09.2026

TRUMP-IRAN TALKS

US President Donald Trump has said special envoy Steve Witkoff and Jared Kushner were part of the US team that met with mediators involved in talks on a potential deal with Iran. Speaking during a bilateral meeting with Ukrainian President Volodymyr Zelenskyy, Trump said the meeting lasted three hours and described it as very good.” Trump said he could not understand why Iran would not agree to a deal, warning that the alternative could be‟obliteration, while saying an agreement could open the way for Iran to become a‟great country. Meanwhile, Trump said his administration was considering a temporary ban on diesel exports after Republican senators called for the US to stop sending diesel to allied countries. Trump said the proposal was under discussion within his administration. Treasury Secretary Scott Bessent confirmed that officials were examining whether a full or partial ban would be feasible, given overall US refining capacity.

<>BAIG/ANI/NET/0314 HR

BAIG: MS NP-II
22.09.2026

ASIAN GAMES 2026 – DAY 4

Olympic medallists Manu Bhaker and Mirabai Chanu will headline India’s Day Four campaign at the Asian Games 2026 in Aichi-Nagoya tomorrow, with several medal opportunities.

Double Olympic medallist Manu Bhaker will compete in the women’s 10-metre air pistol alongside Suruchi Singh and Esha Singh. The trio will compete in the team event and individual qualification in the morning, with the individual final later in the day.

Tokyo 2020 silver medallist Mirabai Chanu will compete in the women’s 49-kilogram weightlifting final. She will be seeking her first Asian Games medal after finishing fourth at Hangzhou in 2023.

In badminton, Lakshya Sen and the Indian men’s team will face China in the team semi-final after defeating Japan in the quarter-finals to secure a medal.

Wushu will also offer a medal opportunity, with Roshibina Devi facing Indonesia's Thania Kusumaningtyas in the women's 60-kilogram sanda semi-final. A victory would assure Roshibina her third consecutive individual Asian Games medal.

India will also face the Philippines in the men's team regu preliminary match in sepaktakraw, while Balraj Panwar will compete in the men's single sculls in rowing.

India's skeet shooters Anantjeet Singh Naruka, Bhavtegh Singh Gill and Mairaj Ahmad Khan will compete in the final day of qualification, while the women's skeet team will also be in action.

India's men's and women's hockey teams, along with both kabaddi teams, will continue their group-stage campaigns.

Indian athletes will also compete in canoe sprint, fencing, squash, swimming, table tennis, boxing, equestrian and soft tennis.

<>BAIG/ANI/PTI/NET/0335 HRS

SANJIO EP-I 22.09.2026

PM-PEJAVARA MATHA SEER

Prime Minister Narendra Modi today met Sri Sri Vishwaprasanna Tirtha Swamiji of Sri Pejavara Adhokshaja Matha, Udupi, along with other dignitaries in New Delhi. On the occasion Mr Modi unveiled the logo of the Birth Centenary Celebrations of Padma Vibhushan Yatikula Chakravarti Sri Vishwesha Tirtha Swamiji. In a social media post, Mr Modi said, the life of devotion, learning and service of Sri Vishwesha Tirtha Swami continues to inspire countless people. He said, the various initiatives being undertaken in the run-up to his birth centenary will further carry forward his noble ideals.

<><>ANUPAM/2105

TRIPTI MP-I 23.09.2026

UNHRC-PAKISTAN

The United Nations High Commissioner for Human Rights, Volker Turk, has accused Pakistani authorities of using excessive lethal force and arbitrary detention to suppress protests. He cited recent student demonstrations in India showed the best response is dialogue with youth leaders, not the excessive use of force. According to media reports, addressing the 63rd session of the UN Human Rights Council earlier this month, Mr Turk highlighted the contrasting responses to public protests in Pakistan and India.

The Council's month-long session, which began on 7th of this month and runs through 7th of next month, placed the remarks within a wider warning about the erosion of civic space. Although they did not amount to a stand alone Council resolution, the media reports mentioned, the stark contrast between the response to India and the criticism of Pakistan has added considerable political weight to the statement in South Asia. According to the report, Pakistan-occupied Jammu and Kashmir has emerged as the most extensively documented flashpoint of the year.

Since early June, the Joint Awami Action Committee has led protests in illegally occupied territory over electricity prices, governance and 12 reserved seats in the so-called legislative assembly. After talks failed, Pakistani authorities banned the JAAC under anti-terror laws, restricted communications and deployed police and paramilitary forces. UN experts have also criticised the use of force and anti-terror laws against Baloch protesters and human rights defenders. They have also raised concerns over arbitrary detention, internet shutdowns and restrictions on activists.

SWATI/IANS/0512

SANJIO EP-I 22.09.2026

EVE - IMD WEATHER

The Indian Meteorological Department (IMD) has issued red alert for extremely heavy rainfall over isolated places of Chhattisgarh, Coastal Andhra Pradesh, Odisha and Telangana for the next two days. The Met Department has predicted heavy rainfall over Arunachal Pradesh, Assam, Meghalaya, Bihar, Jharkhand, Kerala, Maharashtra, West Bengal and Sikkim tomorrow. The weather department also forecast thunderstorms accompanied with highly gusty wind over Madhya Pradesh and Parts of North-East tomorrow.

For Delhi, IMD said the national capital will witness mostly clear skies with no rain. The maximum temperature in Delhi is expected to be around 34 to 35 degrees Celsius while the minimum temperature of 23 to 25 degrees Celsius.

<><><>ABHINAV/ANUPAM/2003

TRIPTI MP-I 23.09.2026

AYUSH-AYURVEDA DAY

The Ministry of Ayush will host the 11th Ayurveda Day in Nagpur, Maharashtra today under the theme "Ayurveda for a Healthier Tomorrow". The Ministry said, Ayurveda institutions, practitioners and stakeholders will participate in the celebrations across India and worldwide. The Ministry said

that the celebrations will bring together key stakeholders from across the Ayurveda ecosystem, providing a platform for knowledge exchange and wider engagement. The 11th Ayurveda Day celebrations will highlight the importance of evidence, research and innovation in strengthening Ayurveda and advancing community wellbeing.

On the occasion, the first-ever Report on the Ayush Services Sector will also be launched. The programme will also feature the launch of Safety Dossiers on Gokshura (Tribulus terrestris) and Chandrasura (Lepidium sativum), Standard Treatment Guidelines (STGs) on Skin Disorders, and other initiatives and publications aimed at strengthening evidence, research, innovation and community wellbeing in Ayurveda. The programme will also witness the launch of "From Traditional Wisdom to Global Leadership: Ayush Vision 2030" Report, the Status Report on Ayush-related Inventions in India, and the CCRAS-AGNI (Central Council for Research in Ayurvedic Sciences - Ayurveda Gyan Naipunya Initiative) Assessment Scale Web Portal.

<><> RISHU/ANUPAM/0519